




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 02 | శనివారం 04-01-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## తెలంగాణలో పెరిగిన చలితీవ్రత

**ఆదిలాబాద్‌లో 7.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత**

హైదరాబాద్,జనవరి3:



తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఁూష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో 8.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్ఈఎల్ వద్ద 8.8, రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరాంపల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయని వాతావరణ శాఖ తెలిపింది.

## వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ

**నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్‌లో త్వరగా పూర్తి**

**రీజినల్ రింగ్ రోడ్డుపై సమీక్షలో సీఎం రేవంత్**



**హైదరాబాద్,జనవరి3:** రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ ప‌క్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సచివాలయంలో ఆర్‌ఆర్ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

అటవీ, ఆర్అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని,రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ఇందుకు ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ పక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని ఆదేశించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఏ గ్రామానికి రోడ్డు లేదనే మాట వినబడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

## లద్దాఖ్‌లోని సరిహద్దుల్లో చైనా స్థావరాలు

**తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్**



**న్యూఢిల్లీ,జనవరి3:** లద్దాఖ్‌లోని సరిహద్దు ప్రాంతంలో చైనా రెండు స్థావరాలను ఏర్పాటు చేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ ప్రాంతంలో చైనా ఆక్రమణలను ఎన్నడూ అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఇటువంటి చట్ట విరుద్ధ, బలవంతపు ఆక్రమణలు చేయడం వల్ల వాటికి చట్టబద్ధత కల్పించినట్లు కాదని పేర్కొంది. ఇదే అంశంపై దౌత్యమార్గాల ద్వారా చైనాకు తమ నిరసన వ్యక్తం చేసినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. 'చైనాలోని హోటాన్ ప్రాంతంలో కొత్తగా రెండు కౌంటీల నిర్మాణానికి సంబంధించిన ప్రకటన చూశాం. ఈ కౌంటీల్లో కొంత భాగం లద్దాఖ్ పరిధిలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని ఎన్నడూ అంగీకరించం. ఈ కొత్త కౌంటీల ఏర్పాటు అనేది ఈ ప్రాంతంలో భారత్‌కు దీర్ఘకాలంగా, స్థిరంగా ఉన్న సార్వభౌమాధికారంపై ఎటువంటి ప్రభావం చూపదు. ఇలా చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణలతో చట్టబద్ధత లభించదని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ డామ్‌ను నిర్మించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో భారత్ తొలిసారి స్పందించింది. దీనిపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ

హైదరాబాద్,జనవరి3:



ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇటీవల దాన కిశోర్ ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

**రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు**



**న్యూఢిల్లీ,జనవరి3:** వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.


## చైనాలో మరో వైరస్ వ్యాప్తి

**ఆస్పత్రులకు క్యూ కట్టిన జనం**

**న్యూఢిల్లీ,జనవరి3:** చైనాలో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కట్టారంటూ వస్తోన్న వార్తలు మరోసారి ప్రపంచాన్ని వణికిస్తున్నాయి. 2001లోనే గుర్తించిన హ్యూమన్ మెటానిమోవైరస్... ప్రస్తుతం డ్రాగన్ దేశంలో వెలుగు చూస్తోన్న కేసులకు ఓ కారణం. చైనా ఉత్తర ప్రాంతంలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆసియా దేశాలు కూడా దీనిపై దృష్టిసారించాయి. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువని అంటున్నారు.

## 6న చర్లపల్లి టర్మినల్ ప్రారంభోత్సవం

**వర్చువల్‌గా ప్రారంభించినున్న ప్రధాని మోడీ**



**హైదరాబాద్,జనవరి3:** ఆధునికీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. రూ.430 కోట్ల వ్యయంతో నిర్మించిన దీన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 6వ తేదీన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. దీంతో సికింద్రాబాద్‌పై భారం తగ్గనుంది. రైళ్లను ఇక చర్లపల్లి వరకు కొనసాగిస్తారు. గత ఏడాది డిసెంబరు 28న ఈ టెర్మినల్‌ను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌ల చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయి. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో ఆ కార్యక్రమం వాయిదా పడింది. కశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టులో కీలక పనులు గత నెలలో పూర్తయ్యాయి. దీంతో దేశంలో మిగతా ప్రాంతాల నుంచి కశ్మీర్ లోయకు రైళ్లు నడిపేందుకు మార్గం సుగమమైంది. ఈ అనుసంధాన ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని మోదీతో ఈ నెల 6వ తేదీన ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంగా చర్లపల్లి టెర్మినల్‌ను కూడా ప్రారంభించాలని ప్రధానిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌లు కొద్దిరోజుల క్రితం కలిసి కోరగా అందుకు ఆయన అంగీకరించారు. చర్లపల్లిలో జరిగే ప్రారంభోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కశ్మీర్‌లో జరిగే కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొంటారు. కశ్మీర్‌కు ఓ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు, రెండు మెయిల్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభించే అవకాశం ఉంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రైలును ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఈ రైలు కాజీపేట స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. ఈ రైలును ప్రవేశపెట్టడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

## ఇది ప్రజాప్రభుత్వం కాదు.. కోతల ప్రభుత్వం

**రైతు భరోసాపై మరోమారు మోసం చేసే యత్నం**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,జనవరి3:** ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మిడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం రైతుల నుండి దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు.

## విమానాశ్రయాల విస్తరణపై దృష్టి

**అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

**అమరావతి,జనవరి3:** రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలతో పాటు కొత్తగా నిర్మిస్తున్న విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయాల్సి ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్‌పోర్ట్‌ల విస్తరణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు.. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలతో పాటు కొత్తగా నిర్మిస్తున్న విమానాశ్రయాలకు సంబంధించి ఈ సమావేశంలో చర్చ జరిగింది.. కుప్పం ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి పరిస్థితిపై చంద్రబాబు నాయుడు.. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.. ఇక, అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు జరుగుతోందన్నారు సీఎం చంద్రబాబు.. ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్‌పై దృష్టి పెట్టాలని సూచించారు.. అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నంకు దగ్గరలో ఈ ఎయిర్‌పోర్ట్ ఉండే విధంగా ఏర్పాటు జరగాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో మెట్రో రైల్ ప్రాజెక్టులపై గురువారం రోజు సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించిన విషయం విదితమే.. ఏపీ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసిన సీఎం.. ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం అయినా.. లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం ఈ మెట్రో రైలు ప్రాజెక్టులకు సాయం చేయాలని విషయాన్ని వెల్లడించారు.. విశాఖ, విజయవాడ లో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు సీఎం. విశాఖలో మొదటి దశలో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కిలోమీటర్ల మార్గంలో.. గాజువాక నుంచి విశాఖ స్టీల్ ఎలాంట్ వరకు 4 కిలోమీటర్ల పాటు డబుల్ డెక్కర్ మోడల్‌లో మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు.

# కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ సామాజిక వేత్త

### -ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత అందరివాడు, కాంగ్రెస్ పార్టి జిల్లా అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్



**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 3**
భూక్యా బాలు నాయక్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ ను వారి యొక్క కలెక్టర్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు గిరిజన యనకబడిన జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు. అనంతర శాసన సభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ ఎం.ఎల్.ఏ కాంప్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు నియోజక వర్గం ను తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజక వర్గం గా తీర్చి దిద్దలన్నారు అలాగే సంవత్సర కాలంలోనే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వుంటు మంచి పాలన అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం మహబూబాబాద్ మ్యాజీ సర్పంచ్ ప్రముఖ విద్య వేత్త మహర్షీ విద్యాలయ సి.బి.యస్.ఇ స్కూల్ కరస్పాండెంట్ యం. సుధ అర్జున్ రెడ్డి ని వారి యొక్క మహార్షి విద్యాలయ స్కూల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు జిల్లా కేంద్రంలో పిల్లలకు భావి భారత పౌరులుగా తీర్చి దిద్దటానికి తన వంతు ఎంతగానో చొరవ తీసుకొని బాగ శ్రమించి మంచి నాణ్యతమైన విద్యను అందిస్తున్నందుకు ప్రత్యక్షంగా అభినందించారు అలాగే ఈ స్కూల్ లో చదువుతున్న పిల్లలందరికీ బంగారు బాటలు వేయటానికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో రూపిరెడ్డి నవీన్ రెడ్డి, యం.డి, ఇక్బాల్, వేణుగోపాల్, సురేందర్, సౌమ్య భార్గవి, భరత్ నాయక్, తదితరులు పాల్గోన్నారు

# సాంఘిక విప్లవ నారీమణి సావిత్రిబాయి పూలే

### ఎన్ ఎఫ్ ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి

**తొలి సమయం వరంగల్ జనవరి 3:**
భారతదేశంలోని పీడిత సమూహాలైన స్త్రీలు శూద్రులు అతిశూద్రులను సంఘటితపరిచి బానిస సంకెళ్ల నిర్మూలనకై పోరాటాలు నిర్మించుటకు సావిత్రిబాయి పూలే విద్యను ఆయుధంగా ఎంచుకోవడం జరిగిందని నేదునూరి జ్యోతి భారత జాతీయ మహిళా సమఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి తెలిపారు శుక్రవారం రోజున కాజీపేట మండలం ఏ ఆర్ నగర్ లో. బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవం రాస మల్ల దీన అధ్యక్షతన జరిగినది ఇట్టి సమావేశమునకు అతిథులుగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతు స్త్రీ జాతి ఆణిముత్యం సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు కరుడుగట్టిన బ్రాహ్మణిజం కబందాహస్తాల నుండి స్త్రీ జాతికి విముక్తి కల్పించిన మహనీయురాలు మాతృమూర్తి సాటి స్త్రీలకు విద్య చెప్పడానికి సాహసించి విద్యాభివృద్ధిలో ప్రథమ టీచరుగా నిలిచిందన్నారు వేల సంవత్సరాలుగా భారత స్త్రీకి విద్య అందుబాటులో లేదని సావిత్రిబాయి పూలే సొంతంగా పాఠశాలలు నిర్మించి దళిత సోదర మహిళలకు ధైర్యంగా విద్యను అందించిందన్నారు 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే తొమ్మిదేళ్ల వయసులోనే వివాహము చేసుకొని బాధ్యతలు బరువులను స్వీకరించిన ధీరవనిత అన్నారు బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ %చీ%. రాజమౌళి జిల్లా ప్రధాన కార్యదర్శి బతిని సదానందం. మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా



ఉపాధ్యాయ దినంగా ప్రకటించినందుకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. . సావిత్రిబాయి పూలే అందించిన చైతన్యంతో మహిళలు రాజకీయ సాంఘిక ఆర్థిక సమానత్వం సాధించడానికి సమరశీల పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గుంటి రాజేందర్ బీసీ హక్కుల సాధన సమితి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి రాస మల్ల కుమార్ బి రాజమణి పోగుల జ్యోతి ఎర్ర జయ రాయారపు అనిత ఆరు ప్రతిభ ఆర్ వెన్నెల ఇజ్జ పెల్లి జ్యోతి బి ఉష బందెల సంధ్య టి సుశీల సిహెచ్ శాంత సంగీత శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయం

### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి

**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 3:**
మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయమని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహబూబాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ వై గాయత్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా



ఉపాధ్యాయురాలని వారు బాలికల చదువుకోరకు తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే తను చదువు నేర్చుకుని. బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి బాలికల చదువు నేర్పిన ఘన చరిత్ర ఉందని, సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని తీసుకో వాలని ఆయన సూచించారు. బాలికల చదువు ప్రాధాన్యతను వారి ఎదుగుదల, భవిష్యత్తు గురించి నేటి బాలికల సాధికారత రేపటి మహిళా సాధికారతకు పునాది వంటిదని ఆయన అన్నారు. బాలికల చదువు కొరకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. అనంతరం జిసిడిఓ, ఎస్ఓ, ట్రైనీ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిసి డిఓ విజయ కుమారి, ఏసీజీ మందుల శ్రీరాములు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, పలువురు ట్రైనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ పంపిణి

**తొలి సమయం తొర్రూరు జనవరి 3**
పెద్ద వంగర మండలం అవుతపురం గ్రామంలో ఈరోజు నిర్వహించిన మన్నూరు కోటయ్య ఐక్యం చైర్మన్ జన్మదిన సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ ఏర్పాటు చేశారువిద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలిపాఠశాల ప్రధానోపాధ్యాయులు కళాధర్.సమాజ సేవే



లక్ష్యంగా సమాజంలోని అవసరార్థులను గుర్తించి, బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారి సేవలు అభినందనీయమని, ఔతాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళాధర్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ లయన్, ఐ క్యాంపు చైర్మన్లయన్ మన్నూరు కోటయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని, వారి ఆర్థిక సహాయంతో అవుతాపురం పాఠశాలలోని 33 మంది విద్యార్థులకు సుమారు 14 వేల రూపాయల విలువగల స్టడీ మెటీరియల్ను ప్రధానోపాధ్యాయులు సమక్షంలో విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు లయన్ కోటయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అధ్యక్షులు లయన్ నవీన్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, మాలాంటి లయన్స్ క్లబ్స్ వారు అందిస్తున్న సేవలను సదుపాయాలను వినియోగించుకొని, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదిగి తమ తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మాతృభూమికి ,మంచి పేరు తీసుకురావాలని కోరినారు .ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని అన్నారు విద్యార్థులకుఎంతో కొంత సేవ చేసినందుకు తృప్తిగా ఉందని లయన్ కోటయ్య అన్నారు .ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ శంకర్, సభ్యులు వేణుమాధవ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారి ఆధ్వర్యంలో భాగ్యలక్ష్మి కోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఎడిసిఎస్ లయన్ రేగురి వెంకన్న ఆధ్వర్యంలో ప్రతిరోజు మొరిపిరాలలోని పత్తి మిల్లు వద్ద రైతులకు మరియు వాహనదారుల డ్రైవర్లకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు రైతులు డ్రైవర్లు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారిని మరియు లయన్ వెంకన్న చేస్తున్న అన్నప్రసాద వితరణ మాకు ఎంతో సంతోషాన్నిస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి సేవలు అమోఘమని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ రేగురి యశ్వంత్ పాల్గొన్నారు

# నర్సంపేటలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి

### మహిళాఉపాధ్యాయులను సన్మానించిన చింతకింది కుమారస్వామి సిపిఐ నేత పంజాల రమేష్



**తొలి సమయం జనవరి 3:**
194వ సావిత్రిబాయి పూలే జయంతిని నర్సంపేట బీసీ హక్కుల సాధన సమితి మండల సమితికార్యదర్శి అడ్డగట్ల యువరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పంజాల రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మొదటి అంబేద్కర్ కు పూలమాల వేసారు, అనంతరం సావిత్రిబాయి పూలే ను పూలదండలతో అలంకరించి, చిత్రపటానికి దండలు వేసీ పూలు చల్లారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ రెండు వేల ఏండ్ల క్రితం అగ్రవర్ణాలు ఏర్పాటు చేసుకొన్న మనుస్మృతి రాజ్యాంగం ప్రకారం ఆనాటి పాలనలో బెస్ట్ కమ్యూనిటీస్ అయిన బీసీలను శూద్రులుగా ప్రకటించి, దళితులను పంచమ వర్ణంగా సృష్టించిన బ్రాహ్మణీయ మనువాద రాజ్యాంగం బీసీల వృత్తులకు కులాల పేర్లు ప్రకటించి,భూమికీ,చదువుకు, ఉద్యోగాలకు వ్యాపారాలకు, దూరం చేయడంతో పాటు దళితులను అంటరాని వారిగా ఊరికి ఆవతల నెట్టేసి గుడికి బడికీ దూరంగా ఉంచినందునే, అగ్రవర్ణ వ్యవస్థను ఢీకొట్టాలంటే విద్య లేకనే

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సమాజం కోసం పనిచేయాలి : కళావతమ్మ




**తొలిసమయం.వనపర్తి జనవరి 3:**
సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమాజ మార్పు, మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఈ కళావతమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ ఆఫీసులో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళావతమ్మ మాట్లాడుతూ.. 1848లో పూణేలో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి దేశంలోని తొలి మహిళా టీచర్ గా చదువులు చెప్పారన్నారు. 20 పాఠశాలలు స్థాపించి దళితులు బాలికల విద్య కోసం కృషి చేశారన్నారు. స్త్రీ విద్య ద్వారా దేశ పురోగతి సాధ్యమవుతుందని భావించారన్నారు. కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, స్త్రీ విద్య కోసం ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని పనిచేశారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 ఆమె జన్మదినం సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించటం హర్షనీయమన్నారు. సిపిఐ జిల్లా నేత గోపాలకృష్ణ సావిత్రిబాయి పూలే చరిత్రను వివరించారు. వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ కో కన్వీనర్ శిరీష, నాయకులు జయశ్రీ, శ్రీదేవి, జ్యోతి, నాగమణి, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ రామ్, శ్రీహరి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 3:**
జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూా% గారు హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు.ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.



# సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం : టీపీటీఎఫ్

**తొలి సమయం తొర్రూరు జనవరి3**

పెద్ద వంగర మండల కేంద్రం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు విద్య కోసం జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని టి పి టి ఎఫ్ నాయకులు సోమారపు ఐలయ్య, పెండ్లి రవీందర్‌రెడ్డిఅన్నారు. సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్య వనరుల కార్యాలయం లో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగ వివక్ష, కుల అసమానుతలపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించి అణిచివేతకు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని అర్పించారని పేర్కొన్నారు ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారుగత కొన్ని సంవత్సరాలుగా ఆధునిక భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పుట్టినరోజును "జాతీయ మహిళా విద్య దినోత్సవంగా" ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ 2018 లోనే తీర్మానం చేసిందని తెలిపారు. ఫెడరేషన్ కార్యకర్తలుగా ఆమె ఆశయ సాధనకు కృషి చేస్తూ



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్, ప్రధాన కార్యదర్శి వొళ్ళల శ్రీనివాస్ మండల నాయకులు రాజలింగం,.రమేష్,వెంకటేశ్వర్లు,యుగేందర్, గౌరీశంకర్, ప్రభాకర్,దయాకర్, మురళి, లావణ్య,చిరంజీవి,అరుణ, అంభాభవాని ఇతరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తోంది

## తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**తొలి సమయం వరంగల్ జనవరి 3:**

మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీ సన్నాలకు 500 బోనసు రైతు భరోసా పంట నష్టపరిహారం మట్టి పరీక్షలు ఇలా అనేక రకాలుగా వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుతుంది అన్నారు. వ్యవసాయంపై మంచి పట్టు అనుభవమున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనకు వరంఅన్నారు ఆయన 200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ చేస్తున్నారు అన్నారు ప్రతి రైతు ఈ పంట వైపు మొగ్గ చూపాలి అన్నారు. జనగామ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ కు అనువైన భూములు ఉన్నాయి అన్నారు. మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నాడు ప్రాజెక్టులో కాలువల నిర్మాణంతోనే ఈ ప్రాంతం ప్రస్తుతం సస్యశ్యామలమైంది.అన్నారు. 100% సరిగా మారి సాగు జరుగుతుంది అంటే ఆ మహానేత చలవే అన్నారు. రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలి అన్నారు మూడేళ్లు వరుసగా వరి పంట సాగు చేస్తే నేల చౌడుగా మారుతుంది దిగుబడులు కూడా పెరుగుతాయిఅన్నారు. వరి సాగు చేయడం వల్ల రైతుకు మిగిలే లాభం తక్కువే ఆయిల్ ఫామ్ వేరుసెనుగా ఇతర ఆరు తాటి పంటల వైపు మొగ్గుచూపితే అధిక లాభాలు ఆర్జించే అవకాశం ఉంటుంది. అన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు సమయంలో కోతులు అడవి పందుల బెడద ఉండదు అన్నారు. ఇక్కడ ఎవరికీ అందించే సాగునీరు మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ కు అందించే అవకాశం ఉంటుంది.అన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగులో అంతర్ పంటగా అనేక పంటలను వేసుకునే అవకాశం ఉంటుంది అంతర్ పంటలపై వచ్చే లాభాలతో ఆయిల్ ఫామ్ సాగు చేసుకుని దానిపై వచ్చే లాభాన్ని వెనుకేసుకోవచ్చు అన్నారు ప్రస్తుతం అనేక దేశాల నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాము అన్నారు రైతులకు ఎలాంటి బెంగ లేదు ఎంత సాగు చేసినా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి.అన్నారు. జనగామ నీళ్లల్లో ఆయిల్ ఫామ్ సాగు 21 శాతం దిగుబడి వస్తుంది.అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుపై కొన్ని రైతు సంఘాలు పక్కదోలు పట్టించే పరిస్థితి ఉంది గత విఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో కొన్ని ప్రైవేటు కంపెనీలకు అనుమతులు ఇచ్చారు వారు ప్రభుత్వ ఆయిల్ ఫేడ్ మార్కెట్లు దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే ఓసి, బీసీ రైతులకు డ్రిప్పు కోసం 80 శాతం ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీ ఇస్తున్నాం.ఎకరా సాగుకు మెయింట నెన్స్ కింద 4500 మొక్కకు 25 రూపాయలు తోపాటు మూడేళ్ల పాటు తామే పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రస్తుతం జనగామలో 7000 ఎకరాల విస్తీర్ణం లో ఉన్న ఆయిల్ ఫామ్ త్వరలోనే 30 వేలకు పెంచుతాం ప్రస్తుతం సిద్దిపేట జిల్లా దేవుని నెరవేటర్ లో ఆయిల్ ఫ్యాక్టరీ ఉండగా జనగామలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాంఅన్నారు. -జనగామ జిల్లాలోని జనగామ పాలకుర్తి స్టేషన్ఘన్పూర్ మూడు నియోజకవర్గాల్లో కలెక్షన్స్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నాం ఇందుకు సంబంధించి స్థల సేకరణ పూర్తయింది వ్యవసాయ క్షేత్రం నుంచి ఆయిల్ ఫామ్ కలెక్షన్ సెంటర్లకు తీసుకువచ్చే సమయంలో ట్రాన్స్పోర్ట్ సైతం ఆయిల్ పెట్టందిస్తుంది. ఆయిల్ ఫుడ్ ప్రస్తుతం 12.5% ప్రాఫిట్ లో ఉంది %ూ%సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ఆయిల్ పేడ్న మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు 356 కోట్ల నిధులను విడుదల చేసింది. త్వరలో ప్రతి జిల్లాలో విజయ ఆయిల్ అమ్మకాల కోసం ప్రత్యేక భవనము సేల్స్ కౌంటర్లను ఏర్పాటు చేస్తాం. ఆయిల్ ఫార్ మొక్కలు ఇచ్చే సమయంలో కల్లి మొక్కలు వస్తే అందుకు సంబంధించి తామే రీప్లేస్మెంట్ చేస్తాము -జనగామ మండలం సిద్దంకి గ్రామంలో ఉన్న 65 ఎకరాలకు సంబంధించి ఆయిల్ షెడ్డు తీసుకొని అందులో నరసరి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము ఉమ్మడి జిల్లాలోని ఇది అతి పెద్ద ప్రాసెసింగ్ సెంటర్ అవుతుంది ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉంది మూడు నెలల్లో పూర్తి చేసే ప్రయత్నంప్రస్తుతం పెంబర్తి జంక్షన్ వద్ద 32 ఎకరాల్లో ఉన్న నర్సరీని చంపకిల్స్ కు తరలించే ప్రయత్నం చేస్తున్నం అక్కడ రెండెకరాల కేటాయించారు...

# యాదవులకు జనాభా ప్రాతిపదికగా చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలి

## అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వక్తల డిమాండ్

**తొలి సమయం ఇల్లందు జనవరి 3:**

బీసీ కులాలలో అధిక జనాభా గలిగిన యాదవులను పార్టీలు, ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, గద్దెనెక్కిన తర్వాత యాదవులకు పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ విషయాన్ని సహించేది లేదని, భవిష్యత్తులో ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన తప్పదని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పార్టీలను ఉద్దేశించి హెచ్చరించారు. ఈరోజు హైదరాబాద్ శుభం కన్వెన్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న యాదవులకు చట్ట సభలలో గాని రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో గాని, జిల్లాస్థాయి పదవులలో గాని నేటి ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదని, గత ప్రభుత్వంలోనే కనీసం గుడ్డిలో మెల్లగా అన్నట్లు అవకాశాలు వచ్చాయని, ఈనాటి అధికారపార్టీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, ఇదే విధంగా కొనసాగితే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో తమ సత్తా చూపక తప్పదని, వెంటనే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను, జిల్లాస్థాయి పదవులను ప్రకటించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యాదవులకు గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు ఆసరా పెన్షన్ కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతల రవీందర్ యాదవ్, ఈశ్వరమ్మ, మహబూబ్ నగర్ నుండి శ్రీనివాస్ యాదవ్, మేకల రాజేందర్, బొంతు శ్రీదేవి యాదవ్, గొర్ల యశ్వంత్, బమ్మిడి శ్రీనివాస్ పోచబోయిన శ్రీహరి, మైల్ కోల్ మహేందర్, శేఖర్ యాదవ్, యడ్ల హరిబాబు, తోడేటి లింగరాజు, పల్లెబోయిన శ్రీనివాస్ వేల్పుల రవికుమార్, మేకల మల్లికార్జునరావు మరియు జిల్లాల నుండి యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.




### కుల గణన కుటుంబ సర్వే రెమ్యూనిరేషన్ వెంటనే విడుదల చేయాలి : టీపీటీఎఫ్



**తొలి సమయం. ఇల్లందు జనవరి 3:**

ఇల్లందు మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గారికి టీపీటీఎఫ్ ఇల్లందు మండల శాఖ ఆధ్వర్యంలో వెంటనే రెమ్యూనరేషన్ విడుదల చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి వెంకట్రాం, పి సర్వేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జి భాగ్య రావు గారు మండల కార్యదర్శి బి జగన్ రాజారత్నం బి బాలు గారు మొదలగువారు హాజరయ్యారు.

### సివిల్ సప్లై హమాలి రేట్ల జీవోను విడుదల చేయాలి

**ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులుకందిక చెన్నకేశవులు**





**తొలి సమయం నర్సంపేట. జనవరి 3:**

సివిల్ సప్లై రేట్ల ఒప్పందం జీవో విడుదల చేసి పెరిగిన రేట్ల ప్రకారం బకాయిలను విడుదల చేయాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అన్నారు. నర్సంపేట మండల కేంద్రంలో ఎం ఎల్ ఎస్ పాయింట్ గోడౌన్ వద్ద సివిల్ సప్లై హమాలి కార్మికులు నిర్వహిస్తున్నటువంటి మూడవరోజు సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆహార పంపిణీ పథకం కింద అనేక రకమైనటువంటి నిత్యవసర సరుకులను తమ రక్తాన్ని చెమటగా మార్చి ఈ దేశానికి రాష్ట్రానికి సంపదను అందిస్తుంటే సివిల్ సప్లై హమాలి కార్మికుల పై చవితి తల్లి ప్రేమ చూపెడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి అమలు పరచాల్సిన రేట్ల జీవో ఒప్పందాన్ని మభ్యపెడుతూ హమాలి కార్మికుల పొట్టలు కొడుతున్నాడని ఆయన అన్నారు తక్షణమే అక్టోబర్ లో యూనియన్ సివిల్ సప్లై అధికారులు మధ్య జరిగినటువంటి ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేసి తగు న్యాయం చేయాలని లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడికి వెనుకాడబోమని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలి కార్మికులు కొత్తగట్టు నరసింహం బక్కెర కిషోర్ తుప్పతి కుమారస్వామి గొర్రె కుమారస్వామి మిట్టపల్లి సురేందర్ రాయరాకుల సతీష్ కొలువుల సాంబయ్య తుప్పతి రమేష్ ఎల్లబోయిన శ్రీను సిలువేరు బాబు తదితరులు పాల్గొన్నారు

### యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**తొలి సమయం వరంగల్ జనవరి 1:**



నూతన సంవత్సరం సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు కుటుంబసమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనంసింహ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి మరియు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు కార్యకర్తలకు, యువతీ, యువకులకు, ఉద్యోగులకు ప్రజల ందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. నూతన ఆశయాలు లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అందరూ అడుగుపెట్టాలని వారు ఆకాంక్షించారు. ఆ భగవంతుడు ప్రజలను ఎల్లపుడు క్షేమంగా చూడాలని ఈ నూతన సంవత్సరం ప్రజలందరికి మరిన్ని విజయాలు అందించాలని కోరుకున్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తొలి సమయం దంతాలపల్లి జనవరి 3



దంతాలపల్లి మండలం రామాంజపురం గ్రామంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు రామచంద్ర నాయక్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఏఎంసి వైస్ చైర్మన్ మరియు దంతాల పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి కొమ్మినేని సతీష్ మండల నాయకులు రాములు మాజీ ఎంపిటిసి నెమ్మదియాకరణ ఎస్కే జానీ భాష పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఏసిబి నోటీసులు

**తొలి సమయం,డెస్క్ హైదరాబాద్ జనవరి 3:**



ఫార్ములా ఈ-రేస్ కేసు లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని శుక్రవారం జారీ చేసిన నోటీసులలో పేర్కొన్నారు. కేటీఆర్ తో పాటు బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ లకు కూడా నోటీసులు జారీ చేశారు. కేటీఆర్ విచారణ పూర్తయిన తర్వాత వారిని విచారించనున్నట్లు సమాచారం.మరోవైపు ఈ కేసులో ఇప్పటికే నోటీసులు అందుకున్న హెచ్ఎండీఏ విశ్రాంత చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈడీ విచారణకు గైర్హాజరయ్యారు. గడువు కావాలని ఈమెయిల్ పంపారు. దాంతో వారిద్దరి విచారణను తాత్కాలికంగా వాయిదా వేసి కొత్త తేదీలతో ఈడీ అధికారులు మళ్లీ నోటీసులు జారీ చేశారు. ఫార్ములా ఈ రేసు నిర్వహణకు మంత్రి మండలి ఆమోదం లేకుండా, ఆర్బీఐ అనుమతి తీసుకోకుండానే నిధులు మళ్లించారన్న ఆరోపణపై మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ పూర్వ కమిషనర్ అర్విద్ కుమార్, హెచ్ఎండీఏ విశ్రాంత చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎ న్ రెడ్డిలపై అవినీతి నిరోధకశాఖ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే...

# టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్**




**తొలి సమయం తొర్రూరు జనవరి3**

పెద్ద వంగర మండల శాఖ ఆధ్వర్యంలో నూతన 2025 సంవత్సర క్యాలెండర్ మండల విధ్యా శాఖ అధికారి బుధరాపు శ్రీనివాస్ ఆవిష్కరణ చేయడం జరిగిందిఈ సందర్భంగా మాట్లాడుతూ టిపిటిఎఫ్ నిబద్ధత గల సంఘము అని, విద్యార్థులు, పాఠశాలల పరిరక్షణకు మరియు ఉపాధ్యాయుల సమస్యల పైన పోరాడుతుంది అన్నారు.. ఈ నూతన సంవత్సరం లో ఉపాధ్యాయులు మరింత అంకిత బావంతో, రెట్టించిన ఉత్సాహం తో పని చేయాలని, పాఠశాలల, విద్యార్థుల అభివృద్ధికి పాటు పడాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలనీ సూచించారు.. కార్యక్రమం లో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు

# ఎల్ఓసి మంజూరు చేపిచ్చిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జనవరి 3**

తొర్రురు మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన వై సుందరయ్య తండ్రి చంద్రయ్య కు సహాయంగా, ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా అవసరమైన ఆర్థిక సాయాన్ని (లెటర్ ఆఫ్ క్రెడిట్) 2,50,000 రూ.. మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాటా ్లడుతూ తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు. అనారోగ్యంతో చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమైన వారికి.నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను గుర్తించి, ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయం చేసి అవసరమైన సాయం అందించడంలో చొరవ తీసుకొని పేద ప్రజలకు అందజేస్తామని తెలిపారు.

# మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్

**ప్రారంభించిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం**

**హైదరాబాద్,జనవరి3:** హైదరాబాద్ నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాలను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. 1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషా మహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో ఘనంగా

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయం**

**బాలికల సాధికారత రేపటి మహిళా సాధికారతకు పునాది**

**డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**

**తొలి సమయం నర్సంపేట జనవరి 3:**

మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయమని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ని ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ భారతదేశంలో సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని వారు బాలికల చదువుకోరకు తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే తను చదువు నేర్చుకుని. బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి బాలికల చదువు నేర్పిన ఘన చరిత్ర ఉందని, సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని తీసుకోవాలని ఆయన సూచించారు. బాలికల చదువు ప్రాధాన్యతను వారి ఎదుగుదల, భవిష్యత్తు గురించి నేటి బాలికల సాధికారత రేపటి మహిళా సాధికారతకు పునాది వంటిదని ఆయన అన్నారు. బాలికల చదువు కొరకు ప్రతి ఒక్కరూ



అంకితభావంతో పనిచేయాలని అన్నారు.కల్పించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,కో ఆర్డినేటర్ శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి,మహిళా ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే చరిత్ర ను విద్యార్థులకు బోధించాలి

**సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో నాయకులు**

**తొలి సమయం వరంగల్ జనవరి 3:**



భారతదేశంలోని మెజార్టీ ప్రజలకు విద్యతో పాటు నైతిక విలువలు, చైతన్యం అందించిన సావిత్రీబాయి పూలే చరిత్రను ఎదుగుతున్న విద్యార్థులకు బోధించాలని ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, సాయిని నరేందర్, పోతుల శ్రీమాన్ లు అన్నారు. సావిత్రీబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం న్యూ లయోలా పాఠశాలలో అమ్రీన్ సైయదా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ మాట్లాడుతూ భారత సమాజానికి సావిత్రీబాయి చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహాతల్లి పుట్టిన రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కుల జనగణన జరపడమే కాకుండా బహుజన సమాజం అభివృద్ధికి కృషి చేసిన మహనీయుల ఆశయాలను అమలు చేయడానికి ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వి.సి.కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో సగబాగమైన మహిళల అభ్యున్నతికి త్యాగపూరిత ఉద్యమం చేసిన అమ్మ సావిత్రీబాయి పూలే స్ఫూర్తిని విద్యాలయాల్లో బోధించాలని, ఆనాడు మహిళలపై వివక్ష చూపినట్లుగానే నేటి సమాజంలో అడుగడుగునా మహిళలపై దాడులు జరుగుతున్నాయని, అణగారిన వర్గాల మహిళలను అన్ని రంగాల్లో అణచివేస్తున్నారని, సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో మహిళా సాధికారితను, సమానత్వాన్ని సాధించాలని అన్నారు. ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే దంపతుల కృషి వల్ల ఎదిగిన బహుజన సమాజం మిగతా సమాజం ఎదగడానికి కృషి చేయాలని, ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషించే చట్టసభల్లో, మహిళా రిజర్వేషన్లలో బి.సి లకు రిజర్వేషన్లు లేకపోవడం దుర్మార్గమని అన్నారు. సావిత్రీబాయి స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి రిజర్వేషన్లతో పాటు మహిళా బిల్లులో బి.సి మహిళా కోటాకై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ కొంగర సాంబలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.కవిత మాట్లాడుతూ పూలే దంపతులు చేసిన పోరాటాన్ని లయోలా పాఠశాల విద్యార్థులు చాలా చక్కగా ప్రదర్శించారని, చిన్న వయసు నుండే మహనీయుల చరిత్రను, నైతిక విలువలను విద్యా సంస్థల్లో బోధించడం వల్ల అసమానతలు లేని సమాజం నిర్మితం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి మాట్లాడుతూ విద్య లేని కాలంలో త్యాగపూరిత ఉద్యమం ద్వారా పూలే దంపతులు అణగారిన వర్గాలకు విద్యానందిస్తే నేడు ప్రైవేట్, కార్పొరేట్ విద్య వల్ల అణగారిన వర్గాలకు నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. సావిత్రీబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయుల భద్రత, వేతనాల గురుంచి ఆలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది ఎగ్గడి సుందర్ రామ్ మాట్లాడుతూ పూలే దంపతులు ఒకరికి ఒకరు సహాకారంతో సమాజానికి ఎంతో సేవ చేశారని, నేటి సామాజిక ఉద్యమకారులు కూడా సావిత్రీబాయి పూలే లాగా ఉద్యమించి న్యాయంగా దక్కాల్సిన వాటాను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల ఉపాధ్యాయులకు, అతిథులుగా వచ్చిన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ కర్ర చంద్రశేఖర్ మెమోంటో లు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కొంగర జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థితికి ఎదగాలి

**- ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలి**

**- హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు - జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు**

**హైదరాబాద్,జనవరి3:** నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. 'అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారేనని అన్నారు. 'ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు తెదేపా ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయన్నారు. 'దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగు వారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కో-వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్-10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా.. ఎలా ఉన్నా.. పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101